# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 15 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం 15-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





# ధరణి స్థానంలో భూభారతి

## కొత్త పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- ధరణి ఓ పీడకల లాంటిదని సీఎం విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు -మిగతా 2 లో



## పర్యావరణ విధ్వంసం లో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**చండీఘడ్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని -మిగతా 2 లో



## గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు

- పాడైన మందులను ఇచ్చి గోవుల ఆరోగ్యం దెబ్బతీసారు
- భూమనకరుణాకర్ ఆరోపణల్లో వాస్తవం లేదు
- టీటీడీ ఇవో శ్యామలరావు వివరణ

**తిరుపతి -ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టీటీడీ గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టీటీడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టీటీడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు -మిగతా 2 లో



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత

- వర్గీకరణ అమలు చేస్తు ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్దత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సీఎం రేవంత్

**హైదరాబాద్,**
తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. -మిగతా 2 లో

## అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం




- పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్
- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను -మిగతా 2 లో



## తెలంగాణలో ఇది చారిత్రాత్మక రోజు

### భూభారతి ప్రారంభంపై డిప్యూటి సీఎం భట్టి

**హైదరాబాద్ ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14 తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూభూరతి పోర్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన భట్టి.. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి తెచ్చామన్నారు. సామాన్య రైతులకు అర్తమయ్యేలా భూభారతి తీసుకొచ్చామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ 24 లక్షల ఎకరాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు భట్టి. ధరణి రైతుల పాలిటి శాపంగా మారింది. రైతుల ఆత్మగౌరవాన్ని ధరణితో తాకట్టు- పెట్టారు. ధరణి సమస్యలను -మిగతా 2 లో

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి



- అందుకే దానిని బంగాళాఖాతంలో విసరేసాం
- ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్ తెచ్చాం
- అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే -మిగతా 2 లో



## నేడు ఏపీ కేబినేట్ భేటీ

- అమరావతి తదితర పనులపై చర్చించే ఛాన్స్

**అమరావతి, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం -మిగతా 2 లో

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

### సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

**న్యూఢిల్లీ**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ -మిగతా 2 లో

# ధరణి స్థానంలో భూభారతి

(మొదటి తరువాయి)

మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మిా పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు. ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు.

# పర్యావరణ విధ్వంసం లో కాంగ్రెస్ బిజీ

(మొదటి తరువాయి)

ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి

అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు.

## అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

(మొదటి తరువాయి)

కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనది తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది.

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

(మొదటి తరువాయి)

చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వివీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు- వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి తరువాయి)

ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు

(మొదటి తరువాయి)

జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటు-చేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోంద న్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు తెలిపారు. , పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు.

## తెలంగాణలో ఇదిచారిత్రాత్మక రోజు

(మొదటి తరువాయి)

ప్రస్తావించినా గత ప్రభుత్వం పట్టించుకోలె. ధరణితో ఎంతో మంది రైతులు కన్నీళ్లు పెట్టారుధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పినం. భూమి అంటే నమ్మకం, ఆత్మ గౌరవం. ప్రజలకు పనికొచ్చే చట్టం తెస్తామన్నాం..చెప్పినట్టు- చేశాం. హక్కులు కోల్పోయిన రైతులకు హక్కులు కల్పించేందుకు భూ భారతి తెచ్చాం. భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నం. పదేళ్లలో అసైన్ మెంట్ కమిటీలు లేవు. అసైన్ మెంట్ కమిటీ-ని పునురుద్ధరిస్తాం. ఏళ్లుగా సాగు చేసుకుంటు-న్న వారికి పట్టాలిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం చట్టాలు తెస్తుంది కానీ పాలకుల కోసం కాదు. గత సర్కార్ హయాంలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భూమికి, రైతులకు విడదీయలేని బంధం ఉంది ఆ బంధం అలాగే ఉంచాలి.మొదటి సారి రైతులకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని భట్టి అన్నారు.

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు.ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది.

## నేడు ఏపీ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ఎలాట్లు- ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ- తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

## తెలుగు పంచాంగం 15/4/2025,మంగళవారం



సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:03
సూర్యాస్తమయం: సాయంత్రం 6:28
తిథి
కృష్ణ ద్వితీయ: ఉదయం 8:25 వరకు
కృష్ణ తృతీయ: ఉదయం 8:25 నుండి రేపు మధ్యాహ్నం 1:17 వరకు
నక్షత్రం
విశాఖ: రాత్రి 3:10 వరకు
అనూరాధ: రాత్రి 3:10 నుండి రేపు ఉదయం 5:55 వరకు
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహుకాలం: మధ్యాహ్నం 3:22 -సాయంత్రం 4:55
యమగండం: ఉదయం 9:10 - 10:43
దుర్ముహూర్తం: ఉదయం 8:32- 9:22, రాత్రి 11:06 - 11:52
వర్జ్యం: ఉదయం 6:30 - 8:18
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:51 - 12:40
అమృతకాలం: సాయంత్రం 5:16 - 7:04
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:26 - 5:14 ?

# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి...



**అంబర్ పేట్,ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బాగ్ అంబర్పేట్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సంజయ్ నగర్ ఈ సేవ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, గారలాల్, ఈఎస్ ధనుంజయ, పి.గోవర్ధన్ రెడ్డి, నాయకులు ఎడెల్లి అజయ్ కుమార్, పాకాల విజయ శేఖర్, మంగి శివకుమార్, ఎల్.శ్రీనివాస్, బి.శివకుమార్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, రామ్ రెడ్డి, షరీఫ్, సుధాకర్, రాములు యాదవ్, హరికృష్ణ, నర్సింగ్ ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

# ఊపిరిరాడక ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు



**చేవెళ్ల, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కారు డోర్ లాక్ కావడంతో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతిచెందిన విషాద ఘటన చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పామేన గ్రామానికి చెందిన కావలి వెంకటేష్ - జ్యోతి దంపతుల కుమార్తె తన్మయి శ్రీ(5), షాబాద్ మండలం సీతారాం పూర్ గ్రామానికి చెందిన మహేందర్ -ఉమారాణి దంపతుల కుమార్తె అభినయ శ్రీ (4) తన మామయ్య తెలుగు రాంబాబు పెళ్లి (ఈనెల 30న) నిమిత్తం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామానికి వచ్చారు.ఇంటి ముందు గల తమ మామయ్య కారులోకి ఇద్దరు పిల్లలు ఇవాళ మధ్యాహ్నం 12:30 నిమిషాల ప్రాంతంలో ఎక్కారు. ఈ విషయాన్ని బంధువులు, కుటుంబ సభ్యులు గమనించలేదు. బయట ఎక్కడో ఆడుకుంటున్నారని భావించారు. అయితే మధ్యాహ్నం 2గంటల సమయంలో కారులో చూడగా.. ఇద్దరు చిన్నారులు స్పృహ తప్పి పడి ఉన్నారు. లాక్ తీసి కుటుంబ సభ్యులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు పిల్లలను తరలించారు. చిన్నారులను వైద్యులు పరీక్షించినా ఫలితం లేకపోయింది అప్పటికే ఆ ఇద్దరు పిల్లలు మృతిచెందారు. చిన్నారుల తల్లిదండ్రుల రోధనలతో ఆసుపత్రి ప్రాగణం నిండిపోయింది.

# ఫిల్మ్ నగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవాలు

-పాల్గొన్న ఎమ్మెల్యే దానం, కాటూరి రమేష్, మామిడి నర్సింగరావు...



**ఫిలింనగర్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఖైరతాబాద్ నియోజకవర్గ జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 134 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు కేవలం ఎస్సీ ఎస్టీ వర్గాలకు మాత్రమే చెందినవాడు కాదు ఆయన మన అందరి దైవం, రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకమని, భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు అని అన్నారు. మనకు ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్న మహానుభావుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, మామిడి నర్సింగ్ రావు, జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు మరియు మహిళా నాయకురాలు మరియు వివిధ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు

-తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి..



**హైదరాబాద్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం 2025 అమలులోకి తీసుకువచ్చి రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మాణం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తరుపున, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ తరుపున, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ తరుపున, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దేశంలో ఎక్కడా కూడా లేని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టించి, రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతులకు బాటలు వేసిన ప్రభుత్వానికి రెవెన్యూ ఉద్యోగులందరం రుణపడి ఉంటాము. భూ భారతి చట్టం - 2025 ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, , డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్, జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శులు రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామ్ రెడ్డి, బిక్షం తదితరులు సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.రమణ ఆకస్మిక మృతి...

-ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు...
-టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ...



**హైదరాబాద్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె. రమణ అనారోగ్య కారణాలతో కామారెడ్డి లోని తన నివాసంలో శనివారం మృతి చెందారు. కె.రమణ ఏపీటీఎఫ్ లో జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమ బలోపేతానికి ఏర్పడ్డ టిటిఎఫ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, టిపిటిఎఫ్ కు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసే ఉద్యోగ విరమణ పొందారు. టిటిఎఫ్, టిడిటిఎఫ్, టీపీటీఎఫ్ మూడు సంఘాల ఐక్యతకోసం టీపీటీఎఫ్ పునర్నిర్మాణానికి ప్రధాన భూమిక పోషించి ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకునిగా విద్యారంగం కోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రమణగారు చేసిన పోరాటాలు మరువలేనివని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి ఒక ప్రకటనలో సంతాపం తెలిపింది. కామన్ స్కూల్ విద్యా విధానం కావాలని, ప్రభుత్వ ఆధీనంలోనే విద్య కొనసాగాలని నిరంతరం శ్రమించారని, సమసమాజ స్థాపన కోసం, శ్రామిక వర్గాల అభివృద్ధి కోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని, రమణ మరణం పట్ల టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ టిపిటిఎఫ్ సానుభూతి తెలిపింది.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ఏడెల్లి అజయ్ ...



**అంబర్ పేట్,ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మల్క కొమురయ్య హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో భాజాపా నేతలు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, కన్నే రమేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, సందీప్ యాదవ్, క్షీరసాగర్, మేకల సారంగపాణి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు అంబేద్కర్

-ఆయన రాజ్యాంగం ద్వారానే సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం
-జిల్లా వ్యాప్తంగా ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు
-విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలతో నివాళి
-వనపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు నివాళులు





**వనపర్తి,ఏప్రిల్ 14( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
రాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు అన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. వనపర్తి నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలకేంద్రాలు, గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మెన్. విష్ణు వర్ధన్ రెడ్డి,మార్కెట్ చైర్మెన్. శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు. చందర్, నాయకులు సతీష్ కుమార్, బ్రహ్మం, సత్యం సాగర్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.బి

# శ్రీరామ చౌరస్తాలో అంబేద్కర్ జయంతోత్సవాలు...

**-పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ విజయ్ కుమార్**



**అంబర్ పేట్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంబర్ పెట్ శ్రీ రమణ చౌరస్తాలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి అంబర్ పెట్ శ్రీ రమణ చౌరస్తాలో, మరియు అంబర్ పెట్ డివిజన్ బాపునగర్, న్యూ పటేల్ నగర్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సంఘ సంస్కర్త అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్పేట్ నియోజకవర్గంలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవాలు ...

**-పాల్గొన్న మాజీ మంత్రి కృష్ణా యాదవ్ ...**



**అంబర్ పేట్,ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంబర్పేట్ లోని శ్రీ రమణ చౌరస్తా, సంజీవయ్య నగర్ నల్లకుంట గోల్నాక తదితర ప్రాంతాలలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భాజపా నాయకులు శ్రీ కృష్ణ యాదవ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ కు నివాళులు అర్పించిన వారిలో కార్పొరేటర్ అమృత, సంజీవయ్య కే.అనిల్ నాగేశ్వరరావు, బొజ్జ శ్రవణ్ కుమార్, అధిక సంఖ్యలో మాదాపూర్ కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.


# అనగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్

**-నారోజు కుమారస్వామి చారి**

**మర్రిగూడ ఏప్రిల్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర ఓబీసీ నాయకులు నారోజు కుమారస్వామి చారి అన్నారు మర్రిగూడ మండలం ఎరగండ్లపల్లిలో అక్షరమే ఆయన ఆయుధం ఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనం దేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు సముచిత గౌరవం దక్కేలా చేయడంతో పాటు, ఆయన ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తోంది గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారి ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మర్రిగూడ మండల నాయకులు పంగ యాదయ్య .అజ్జలపురం శేఖర్ ,పంగ శేఖర్ . అవాంఛల దామోదర్ యాదయ్య మఠియు mrps నాయకులు తదితరులు పాల్గొన్నారు


# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లు రికవారి

**- సిఐ కృష్ణంరాజు**



**యాచారం,ఏప్రిల్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ పరిధి లో వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న 3 సెల్ ఫోన్లను. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసి పోగొట్టుకున్న బాధితులను హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికీ ఫోన్లు అప్పగించారు సిఐ కృష్ణం రాజు . ఈ సంద్భంగా మాట్లాడుతూ... సెల్ ఫోన్లు పోతే ఆందోళన చెందవదని వెంటనే పోలీస్ లకు సమాచారం అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తేజం రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డా" బి"ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కల్వకుర్తి, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతరత్న, రాజ్యాంగ ప్రధాత, ప్రపంచమేదావి, డా"బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణ బిజెపి నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు తదనంతరం పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా తరలి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మాజీ అధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి, బీసీ మోర్చా పాలకూర రవిగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు నాప శివ, వాకిటి శ్రీకాంత్,అరవింద్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ
## కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు





**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉప్పల వెంకటేష్ , సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టి ఆచారి, మాజీ ఎంపీ రాములు**





**కల్వకుర్తి, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు ఆ మహనీయునికి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా,ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని,బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని,అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ కుమార్,ఆనంద్ కుమార్, సూర్య కుమార్, మాజీ సర్పంచ్ లు కిష్టారెడ్డి, వీరయ్య, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య,స్థానిక నాయకులు భరత్ రెడ్డి,సత్యనారాయణ, వెంకటరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నాగేందర్, మహేష్,నరసింహ, శేఖర్, పర్షరాములు, చెన్నయ్య, బండి లక్మయ్య ,యుగంధర్, కుమార్,ప్రసాద్, పండు ,సతీష్, శ్రీశైలం, లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మరియు అన్ని పార్టీల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మాడుగుల, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ రూపకర్త, న్యాయశాస్త్ర కోవిదుడు, భారత రత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రావిరాళ్ళ మహాదేవ శర్మ అధ్యక్షత వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గౌనీ మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు జక్కుల జంగయ్య యాదవ్, గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, మండల బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు ఎర్కలి కాటం గౌడ్, అసెంబ్లీ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మెట్టు శ్రీనివాస్ గౌడ్, ఈరమల్ల శ్రీను గౌడ్, మండల ఎస్సీ మోర్చ మాజీ ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు, బీజేవైఎం మండల మాజీ అధ్యక్షుడు గౌనీ చంద్రశేఖర్ గౌడ్, ఎంఆర్పిఎస్ జెడల అంజయ్య, అన్నేపాక మహేష్, మిద్దె పెద్దయ్య, మద్దెల నర్సింహ తదితరులు పాల్గొన్నారు. సభలో నాయకులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.

# గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య..!

**-రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లింగారెడ్డిగూడ గ్రామ శివారులో ఘటన..!**
**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..!**
**-హత్య కాబడిన వ్యక్తినీ ఎవరైనా గుర్తు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన..!**
**-కుడి చేతికి జై బాలయ్య టాటూ..!**



**షాద్ నగర్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శివారులోని లింగారెడ్డి గూడా గ్రామం ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయసు గల వ్యక్తిని హత్య చేసినట్టు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు హత్య కాబడిన వ్యక్తి ఐదు అడుగుల అంగుళాల హేత్తు కల్గి బక్క పలచని వ్యక్తి ఓవల ఆకారంలో ఉన్న ముఖం గడ్డం కలిగిన లేత రంగు చాతి ఎడమవైపున ఒక దీర్ఘ చతురస్ర రకం టాటూ కుడి చేతిలో ఒక టాటూ తెలుగులో జై బాలయ్య ఎడమ చేతిలో ఒక టాటూ దీర్ఘ చతురస్ర ఆకారపు గుర్తు ఎడమచేవి పై ఒక నల్ల స్టాడ్ వేర్ మరియు మెడ పై ఒక లాకెట్ వెంకటేశ్వర స్వామి లాకెట్ మరోవైపు అమ్మవారు తో పసుపు మరియు ఎరుపు రంగు దారం మరియు నలుపు రంగు కార్గో ప్యాంటు ముదురు నీలం రంగు చొక్కా తెల్ల రంగు లైన్ టీషర్ట్ ధరించిన వ్యక్తి హత్యకు గురయ్యాడని అతని స్వస్థలం ఎక్కడ ఎవరు ఎందుకు హత్య చేశారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తుపడితే షాద్ నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.. 9440795741.. 8712568282...

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## ఇబ్రహీంపట్నం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక లు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీ నాయకులు , ప్రజా సంఘాల నేతలు, యువకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు... ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కల్వకుర్తి నియోజకవర్గంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నియోజకవర్గం లోని విగ్రహాల వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కడ్తాల మండల కేంద్రంలో ఆమనగల్ పట్టణ కేంద్రంలో పంజూగుల గ్రామంలో అదే విధంగా వెల్దండ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది మరియు గుండూరు గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల మరియు పట్టణ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అదేవిధంగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయి తి విజయ్ కుమార్ రెడ్డి విగ్రహిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది


## ఘనంగా అంబేద్కర్ జయంతి



**యాచారం,ఏప్రిల్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు మేడిపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సంధ్బంగా మేడిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు యాచారం సిపిఎం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు ఎండీ జాంగిర్ , పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వడ్డే మని భూషణ్,, గ్రామ శాఖ కమిటీ సభ్యులుగడ్డం యాదగిరి,మహేందర్,శ్రీకాంత్,రాజు, ఎండీ గౌస్, గజ్జ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా అయ్యప్ప స్వామి విషుపూజ..



**షాద్ నగర్, ఏప్రిల్14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో ఈ రోజు శ్రీ అయ్యప్ప స్వామి విషుపూజ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 5:30 ని.ల కు నిర్మాల్యం,6 గంటలకు విశేష పంచామృతాభిషేకం,ఏడు గంటలకు మహా మంగళహారతి, ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గారు,దాస కృష్ణయ్య గారు,రెటికల్ నందీశ్వర్,కూచి ప్రవీణ్ కుమార్,ఇప్పలపల్లి నర్సింహా,నక్కల విజయ్,ఏలాగని వెంకటేష్ గౌడ్,లక్కాకుల వినోద్ అభిలాష్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకిస్తే పుణ్య ఫలాలు లభిస్తాయి

-మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

-ఎక్లాస్ ఖాన్ పేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

-స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**కేశంపేట, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకిస్తే పుణ్య ఫలాలు లభిస్తాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి



కళ్యాణ మహోత్సవంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం స్వామివారి ప్రేమను, వైభవాన్ని, ధర్మాన్ని, ప్రతిబింబించే దైవిక కార్యక్రమమని అభిప్రాయపడ్డారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవిలా కళ్యాణ మహోత్సవం వైకుంఠంలో జరిగిన దివ్య వివాహాన్ని స్మరించుకుంటూ భూలోకంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తులు జరుపుకుంటారని తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించడంతోపాటు భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటే సకల శు భాలు కలుగుతాయని, యువతి యువకులకు వివాహ గడియలు వస్తాయనే నానుడి ఉందని చెప్పారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను పొందారు. గత రెండు రోజులుగా దేవాలయ ప్రాంగణంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కనుల విందుగా కొనసాగుతున్నాయని, గ్రామంలో సంపూర్ణ దైవిక వాతావరణం నెలకొందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఉత్సవాలలో షాద్ నగర్ నియోజకవర్గంలోని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**షాద్ నగర్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాతగా పేరొందిన అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ముఖ్యకుడాలిలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూర్ మాజీ ఎంపీపీ శువశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు..

-చల్లటి తాగునీరు అందిస్తున్న మంగ మధు ముదిరాజ్..

-చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..


**షాద్ నగర్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణంలో పరిగి రోడ్ లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయీ. ఆరోగ్యానికి ఉపయోగపడేలా మట్టి కుండల్లో నీరు సహాయపడుతున్నాయి. దీంతో పాటు చల్లటి నీటి వలన శరీరంలోని ఉష్ణోగ్రతను సమతాస్థితిలో ఉండే లా, వడ దెబ్బ నుంచి రక్షణ పొందేలా ఉపయోగపడుతున్నాయి. షాద్ నగర్ పట్టణంలో



పరిసర ప్రాంతాల నుంచి షాద్ నగర్ వచ్చిన ప్రజలకు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులకు చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తున్నారు, మంగ మధు ముదిరాజ్. ఈ చలివేంద్రం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రోజు రోజు ఎండలు మండుతున్న తరుణంలో ప్రయాణికులకు, వాహనదారులకు చలివేంద్రాల చల్లటి నీటి ద్వా రా ఉపశమనం పొందుతున్నారు. మంగ మధు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, చల్ల శ్రీకాంత్ రెడ్డి, మురళీమోహన్, తుపాకుల శేఖర్, నల్లమోని శ్రీధర్, బాలరాజు గౌడ్, ముబారక్ అలీ, దగ్గు శ్రీనివాస్ యాదవ్, మన్నే రవి, నీరటి వాసు, రాజమోని నర్సింగ్ రాజ్,రాజమోని జగదీష్,మన్నుపటి ప్రదీప్, గంగమని సత్తయ్య, బూర్గుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు...

## తిరుమలలో కలియుగా దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దంపతులు



**షాద్ నగర్, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కలియుగా దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తిరుమలలో ఉదయం బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి అశీసులు పొందారు .వారి తో పాటు ఆర్యవైశ్య సంఘము షాద్నగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు .స్వామి వారి అశీసులు షాద్నగర్ నియోజక వర్గ ప్రజలపైన ,ఆత్మీయ బంధు మిత్రులపైన అందించాలని ప్రార్థించారు .

# దేవరకొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**దేవరకొండ, ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్ స్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ దేవరకొండ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత కారణంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని వెల్లడించారు. సమాజంలో కుల వివక్షకు తావు లేకుండా సమానత్వం, ప్రజాస్వామిక విలువలతో కూడిన దేశాన్ని నిర్మించడంలో అంబేద్కర్ ఆశయాలు విశిష్టమని ఆయన కొనియాడారు. కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం, అంబేద్కర్ స్ఫూర్తిని అనుసరించి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం, టీఎస్ ప్రైడ్ వంటి పథకాలు దళితుల అభివృద్ధిని కేంద్రీకరించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. దళిత పారిశ్రామికవేత్తలకు రుణాలు అందించడం, విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక గురుకులాలను స్థాపించడం వంటి చర్యలు ముఖ్యమని గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ప్రభుత్వం ఆవిష్కరించడం ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింత బలంగా విస్తరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే చిన్న రాష్ట్రల ఏర్పాటు

**-బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులు**



**వనపర్తి,ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూడాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంవల్లనే హరిజన, గిరిజన మైనార్టీ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని, రాజ్యాంగంలో వారు పొందుపరచిన చిన్న రాష్ట్రల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అన్న వారి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నివాళులు అర్పించారు.

# వెల్దండలో ఈదురుగాలి భీభత్సం



**వెల్దండ,ఏప్రిల్ 14( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
వెల్దండ మండల పరిధిలో పలు గ్రామాల్లో ఈదురుగాలితో కూడిన భారీ వర్షం కురుస్తుంది సాయంత్రం ఒక్కసారి ఆకాశం మబ్బులు కమ్ముకొని ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం మొదలైంది మండలంలోని బొల్లంపల్లి గుండాల చెదురుపల్లి బైలాపూర్ గ్రామాల్లో వర్షం కురుస్తున్నట్లు రైతులు తెలిపారు విపరీతమైన ఈదురుగాలులు రావడంతో తీవ్రంగా నష్టం వాటినే అవకాశం ఉన్నట్లు తెలిపారు అదేవిధంగా కుందారంలో ఈదురు గాలులకు కరెంటు స్తంభాలు నేలకొరిగినట్లు రైతులు తెలిపారు

# అంబేద్కర్ ఉత్సవాల్లో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ రాజేందర్



**అచ్చంపేట ఏప్రిల్ 14( నీలగిరి ఎక్స్ ప్రెస్**
అచ్చంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ ప్రజా భవన్ నందు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరపడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అచ్చంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం రఘురాం చింత ల రాజగోపాల్ రంగాపూర్ దర్గా కమిటీ చైర్మన్ మహ్మద్ రఫీ అచ్చంపేట అసెంబ్లీ ఇన్చార్జి క్యామ మల్లయ్య.భరత్ వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# అన్నదానం ఒక గొప్ప ధార్మిక కార్యక్రమం

**-లయన్స్ మాజీ గవర్నర్, పి డి జి లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**కద్లాల్,ఏప్రిల్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానానికి మించిన దానం మరియు ధార్మిక కార్యక్రమం ఏదీ లేదని, ఆమనగల్లు లయన్స్ క్లబ్ కడ్తాలలో చేస్తున్న ఈ కార్యక్రమాలను అత్యంత నిబద్ధతతో చేస్తున్నారని గుర్తు చేశారు. కడ్తాల లయన్ మెంబెర్స్ ఎంతైనా అభినందనీయులు అని పి.డి.జి లయన్ జి చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు గంప లక్ష్మయ్య పదవ వర్ధంతిని పురస్కరించుకొని గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల గ్రామ బస్సు స్టాండ్ వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ వారి వారి కుటుంబ సభ్యుల జన్మదిన , వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ మీల్స్ అండ్ వీల్స్ వెహికల్ ద్వారా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 350 మందికి అన్నదానం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, గంప లక్ష్మయ్య కుటుంబ సభ్యులు గంప శ్రీనివాస్ గుప్తా, గంప రమేష్ గుప్తా, లయన్స్ క్లబ్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు బి. రాము గుప్తా, ఆర్యవైశ్య సంఘం యూత్ వింగ్ అధ్యక్షులు దేవేంద్ర గుప్తా, లయన్ సభ్యులు నాయకులు గుద్దేటి సాయి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మంగళపల్లి నరసింహ, చేగురి వెంకటేష్, రాఘవేందర్, సతీష్, కొప్పు శ్రీకాంత్, రామకృష్ణ, ఒగ్గు మహేష్, జగదీష్ , బిచ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బీబీనగర్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ కాంస్య విగ్రహానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పటోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు





అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

గోలి పింగల్ రెడ్డి, మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గడ్డం బాలైడ్డి, టంటం లక్ష్మయ్య,బీబీనగర్ మాజీ ఎంపీటీసీలు, గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు,బీబీనగర్ మండల దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు.

# మూత్రపిండాల్లో రాళ్లు

**( కారణాలు, లక్షణాలు, నివారణ)**



మూత్రపిండాల్లో రాళ్లు అనేవి మూత్రపిండాల్లో ఏర్పడే చిన్న ఘన పదార్థాలు. ఇవి ముఖ్యంగా కాల్షియం, యూరిక్ యాసిడ్, ఆక్సలేట్ వంటి పదార్థాల అధిక స్థాయిల వల్ల ఏర్పడతాయి.

**ప్రధాన లక్షణాలు:**కడుపు లేదా వెన్ను భాగంలో తీవ్రమైన నొప్పి.మూత్రంలో రక్తం కనిపించడం.తరచూ మూత్రం రావడం.అస్వస్థత, వాంతులు.

**కారణాలు:** తక్కువ నీరు త్రాగడం.అధిక ఉప్పు, ప్రోటీన్ ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం.కుటుంబ చరిత్ర .కొన్ని ఆరోగ్య సమస్యలు.

**నివారణ:** రోజుకు తరచూ నీరు త్రాగడం.తక్కువ ఉప్పు మరియు ఆక్సలేట్ పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం

డాక్టర్ల సలహా మేరకు మందులు వినియోగించడం.పెద్ద రాళ్లకు శస్త్రచికిత్స లేదా ఇతర వైద్య పద్ధతులు అవసరం కావచ్చు

**గుర్తింపు పరీక్షలు:**

**మూత్ర పరీక్ష:** రక్తం, ఇన్ఫెక్షన్ లేదా రాళ్ల కారక పదార్థాల నిర్ధారణకు

**రక్త పరీక్ష:** కాల్షియం లేదా యూరిక్ యాసిడ్ స్థాయిలను కొలవడం

**అల్ట్రాసౌండ్:** రాళ్ల పరిమాణం మరియు వాటి స్థానం తెలుసుకోవడానికి

**సిటి స్కాన్:** చిన్న రాళ్లను గుర్తించగల అత్యంత ఖచ్చితమైన పరీక్ష

**ఎక్స్‌రే**: కిడ్నీ, యూరెటర్, బ్లాడర్ భాగాలను పరిశీలించడానికి. 24-గంటల మూత్ర సేకరణ: రాళ్లకి కారణం విశ్లేషణకు

**హోమియోపతి చికిత్స:** హోమియోపతి చికిత్స సహజసిద్ధమైన పద్ధతి. ఇందులో రోగి లక్షణాలను, మానసిక పరిస్థితులను, జీవనశైలిని పరిగణనలోకి తీసుకుని వైద్య విధానం రూపొందిస్తారు.

**ప్రయోజనాలు:**
పక్క ప్రభావాలు తక్కువ. శస్త్రచికిత్స లేకుండా రాళ్లను. సహజసిద్ధంగా తొలగించడం.రోగి శరీర సహజ ప్రతిఘటనను మెరుగుపరచడం.రాళ్లు మళ్లీ ఏర్పడకుండా నివారించడం.

వ్యాసకర్త
డాక్టర్. వాస సింధూజ

# ముగిసిన సలేశ్వరం జాతర






-లింగమయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు
-సలేశ్వరం జాతర తొక్కిసలాటలో ఇద్దరి మృతి

**మన్ననూరు, ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సలేశ్వరం జాతర ముగిసింది.దక్షిణాది అమరనాథ్‌గా ప్రసిద్ధి పొందిన సలేశ్వరం క్షేత్రం చైత్ర పౌర్ణమి సందర్భంగా శివయ్య దర్శనార్థం లక్షలాది భక్తులు తరలివచ్చారు. సలేశ్వరం క్షేత్రానికి చేరుకోడానికి భక్తులు కాలి నడకన 4 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా శివయ్య మరియు కాల భైరవుడిని భక్తిశ్రద్ధలతో పూజించేందుకు భక్తులు భారీ సంఖ్యలో చేరుకున్నారు.

**భద్రతా ఏర్పాట్లు లోపభూయిష్టం:**
భక్తుల రద్దీకి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.



సహాయసేవల లేమితో పాటు భద్రతా సమీక్ష లేకపోవడం వల్ల ఈ విధమైన ఘటన చోటు చేసుకుందని అధికారులు తెలిపారు. డీహైడ్రేషన్



మరియు పల్స్ రేట్ తగ్గుదల కారణంగా మృతులు ఉక్కిరిబిక్కిరి అయినట్లు గుర్తించారు.
మరింత సమర్ధవంతమైన పాలనకు పిలుపు: సలేశ్వరం జాతరకు వచ్చే భక్తుల కోసం సదుపాయాలు సమకూర్చడం అత్యవసరమని స్థానికులు పేర్కొన్నారు. హెల్త్ క్యాంపులు, నీటి సరఫరా, భద్రతా నిర్వహణ, దర్శన మార్గాల్లో తగిన ఏర్పాట్లతో ప్రభుత్వ ప్రతిపత్తిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ చర్యలతో భక్తులకు మరింత మెరుగైన అనుభవం కల్పించవచ్చని పేర్కొన్నారు.

# మేలుకోండి కార్యకర్తలారా

- రాజకీయ యాత్రకు ఆర్థిక పునాది అవసరం
-స్ఫూర్తితో ముందుకు సాగాలంటే స్థిరతే బలంగా ఉండాలి



రాజకీయాల్లో నిస్వార్థంగా పనిచేసే యువత, కార్యకర్తలు, విద్యార్థులు పెరుగుతుండటం హర్షణీయం. సామాజిక సేవ, ప్రజా సంక్షేమం పట్ల గల ఆసక్తి గౌరవనీయమే. కానీ, రాజకీయాల్లో దిగే ముందు ఒక కఠినమైన వాస్తవాన్ని గ్రహించడం అవసరం - ఆర్థిక స్థిరత్వం లేకపోతే ఆదర్శ యాత్ర నడవదు. ఇప్పుడు మన రాజకీయ వ్యవస్థ వ్యయం ఆధారంగా మారింది. స్థానిక సర్పంచ్ ఎన్నికల నుంచే లక్షల రూపాయలు అవసరమవుతున్నాయి. ఎమ్మెల్యే టికెట్ల కోసం కోట్లు ఖర్చవుతున్నాయి. ఎంపీ స్థాయి పోటీకి అంతకన్నా ఎక్కువ పెట్టుబడి అవసరం. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్థికంగా స్వయం సమృద్ధిగా లేకపోతే, మీ ఆదర్శాలు, కృషి, ప్రజలతో గడిపే సమయం అన్నీ అర్థరహితమవుతాయి. ఇక్కడే చాలా మంది కార్యకర్తలు, యువత ఆర్థికంగా వెనుకబడుతున్నారు. ఉద్యమాలు, పాదయాత్రలు, ప్రచారాల మధ్య తన కుటుంబాన్ని, జీవనోపాధిని కోల్పోతున్నారు. ఉన్న ఆస్తులు అమ్ముకుని రాజకీయంగా ఎదగాలనుకుంటే, చివరికి అవమానం, అప్పులు, ఒంటరితనమే మిగులుతాయి. నేటి స్వార్థ సమాజంలో మీ పోరాటాన్ని కన్నా, మీరు ఖర్చు చేసిన మొత్తాన్నే సమీక్షిస్తారు.

**ఇలాంటి పరిస్థితుల్లో ముందుగా అవసరమైనది - ఆర్థిక భద్రత.**
ఇది చిన్న ఉద్యోగం కావచ్చు, వ్యాపారం కావచ్చు లేదా క్రమమైన ఆదాయ మార్గం కావచ్చు. ఒక కుటుంబానికి ఆధారంగా నిలవగల సామర్థ్యం, భవిష్యత్తును ఊహించి నడిచే దృక్పథం, పొదుపు అలవాటు
- ఇవన్నీ రాజకీయాల్లో మేల్కొన్న వ్యక్తికి కావలసిన మొదటి అస్త్రాలు.

రాజకీయాల్లో ఎదగడం అంటే జెండాలు ఎగరేయడం, నినాదాలు వేయడం మాత్రమే కాదు. దేశానికి నిజమైన సేవ చేయాలంటే, ముందుగా మీరు బలంగా ఉండాలి. ఆర్థికంగా బలపడితేనే మీరు మీ కుటుంబానికి, సమాజానికి, దేశానికి పట్టుదలగా నిలబడగలుగుతారు.

వాస్తవాన్ని గుర్తించండి -కష్టపడేది మీరు, పదవులు దక్కేది మరొకరికి. ఉద్యమాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి, కానీ అవి ఎవరెవరి చేతుల్లో ఉన్నాయో తెలుసుకోవాలి. మీ ఆర్థిక భద్రతకే ముందుగా ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయాల్లో అవకాశాలు వస్తే, ఆ స్థితికి మీరే సిద్ధంగా ఉండాలి.


అందుకే - మేల్కొండి కార్యకర్తలారా.
ముందుగా ఆర్థికంగా నిలదొక్కుకోండి.
తర్వాతే ఆదర్శాల కోసం పోరాడండి.
అప్పుడే మీ ప్రయాణం దీర్ఘకాలికంగా, విజయవంతంగా మారుతుంది.

**వ్యాస కర్త**
**నరేష్ దండు**



# భావోజీ జాతర మహోత్సవంలో ఎంపీ డీకే అరుణ


**కొడంగల్, ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొడంగల్ నియోజకవర్గంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం బాపు భావోజీ జాతర మహోత్సవాల్లో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జై గురు లోకా మసంద్ బావోజీ, కాళికా మాతల పూజల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆమె భక్తులతో కలిసి జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. జాతర సందర్భంగా గ్రామస్తులు, భక్తులు భారీగా హాజరై ఆలయ దర్శనాలతో పాటు పూజల్లో భాగస్వాములయ్యారు.



ఆలయ కమిటీ విశేష ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని అర్చకులు తెలిపారు. ం ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, "గిరిజనుల ఆరాధ్య దేవతలపై నమ్మకం, భక్తి అనేవి తరం తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఇలాంటి సంప్రదాయాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు.

# అంబేద్కర్‌కు ఘనంగా నివాళి

-పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

# ఏడాదిగా బాలికపై అత్యాచారం..

నలుగురు బాలురతో సహా 8 మంది అరెస్ట్




**గ్యాంగ్‌టక్ ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మైనర్ బాలికపై ఏడాదిగా అత్యాచారం జరిగింది. దీంతో ఆమె ఎప్పుడూ అనారోగ్యంతో బాధపడేది. క్లాస్‌లో మౌనంగా ఉండేది. గమనించిన టీచర్ ఆ బాలికను ఆరా తీయడంతో ఈ దారుణం గురించి బయటపెట్టింది. దీంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఫిర్యాదుతో నలుగురు బాలురతో సహా 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సిక్కింలోని గ్యాల్షింగ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 13 ఏళ్ల బాలికను పనుల్లో సహాయం పేరుతో స్థానిక మహిళ నిత్యం తన ఇంటికి తీసుకెళ్లేది. ఆ బాలికను బలవంతంగా వ్యభిచారంలోకి దింపింది. మహిళ భర్త, మరో ఇద్దరు వ్యక్తులతో పాటు నలుగురు బాలురు ఏడాదిగా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు.కాగా, బాధిత బాలిక ఎప్పుడూ అనారోగ్యంతో ఉండటాన్ని స్కూల్ టీచర్ గమనించింది. అలాగే ఆమె ఎవరితో మాట్లాడకుండా క్లాస్‌లో మౌనంగా ఉండటాన్ని పరిశీలించింది. దీంతో ఏం జరిగిందని ఆ బాలికను ఆరా తీసింది. ఏడాదిగా తనపై లైంగిక దాడులు జరుగుతున్నట్లు ఆమె చెప్పింది. ఈ నేపథ్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఆ స్కూల్ సమాచారం ఇచ్చింది. ఏప్రిల్ 11న పోలీసులకు ఆ సంస్థ ఫిర్యాదు చేసింది. మరోవైపు పోలీసులు వెంటనే స్పందించారు. మహిళ, ఆమె భర్త, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. నలుగురు మైనర్ బాలురను అదుపులోకి తీసుకున్నారు. పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వద్ద ఉన్న బాధిత బాలికకు చికిత్సతోపాటు కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

# రౌడీషీటర్ దారుణ హత్య

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో డాదిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.

# మయన్మార్‌లో మళ్లీ భూకంపం..

**మయన్మార్ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



మయన్మార్ ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. గత నెల 28న 7.7 తీవ్రతతో అక్కడ సంభవించిన పెను భూకంపం ధాటికి వేలాది మంది మరణించిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే అక్కడ వరుస భూ ప్రకంపనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా సోమవారం ఉదయం కూడా మయన్మార్‌లో గంటల వ్యవధిలోనే రెండుసార్లు భూమి కంపించింది.ముందుగా సోమవారం తెల్లవారుజామున ఒకటిన్నర గంటల సమయంలో 4.5 తీవ్రతతో భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే అంటే ఉదయం 10:06కి మరోసారి భూమి కంపించింది. రిక్టరుస్కేలుపై భూకంపం తీవ్రత 4.1గా నమోదైనట్లు ఎన్‌సీఎస్ వెల్లడించింది. భూమికి 103 కిలోమీటర్ల దూరంలో భూకంపం కేంద్రం ఉన్నట్లు పేర్కొంది. 24 గంటల వ్యవధిలోనే రెండుసార్లు భూకంపం వచ్చింది. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు పేర్కొన్నారు.

# బిజినెస్

## రుణ గ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పిన ఎస్‌బీఐ..!

### తగ్గనున్న రుణాల వడ్డీ..!




ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోన్ తీసుకున్న వారికి గుడ్‌న్యూస్ చెప్పింది. రుణాల రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం బ్యాంకు నుంచి వారికి సైతం భారం స్వల్పంగా తగ్గనున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రేపోరేటును తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎస్‌బీఐ రెపో లింక్డ్ లెండింగ్ రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గి 8.25 శాతానికి చేరుకుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)ను 8.65 శాతానికి ఎస్‌బీఐ తగ్గించింది. సవరించిన రేట్లు ఈ నెల 15 నుంచి అమలులోకి వస్తాయని బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా వెల్లడించింది. ఎస్‌బీఐ డిపాజిట్ రేట్లను కూడా 10-25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఏప్రిల్ 15 నుంచి అమలులోకి రానున్నాయి. రూ.3 కోట్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం, 1-2 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై వడ్డీ రేటు 10 బేసిస్ పాయింట్లు తగ్గించగా 6.70 శాతానికి చేరనున్నది. 2 నుంచి మూడేళ్ల మెచ్యూరిటీ వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7 శాతానికి బదులుగా 6.90 శాతం వడ్డీ చెల్లించనున్నది. రూ.3 కోట్ల కంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో.. 180 రోజుల నుంచి 210 రోజుల మెచ్యూరిటీ వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.40 శాతానికి చేర్చింది.211 రోజుల నుంచి ఏడాది లోపు మెచ్యూరిటీ వ్యవధి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతానికి చేరనున్నది. అలాగే ఒకటి నుంచి రెండేళ్ల కొత్త వడ్డీ రేటు ఇప్పుడు 7 శాతం నుండి 6.80 శాతంగా తగ్గనున్నది. మరోవైపు, 2-3 సంవత్సరాలకు కొత్త వడ్డీ రేటు 7 శాతం నుండి 6.75 శాతంగా ఉంటుంది. అమృత్ వృష్టిలో సాధారణ పౌరులకు 7.05శాతం, సీనియర్ సిటిజన్లకు 7.55శాతం వడ్డీ చెల్లించనున్నది.

## తగ్గిన బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందో తెలుసా..

**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజు రోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడిపైకి మళ్లీ పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో మేలిమి పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. గత కొంతకాలం నుంచి నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న ధరలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే స్వచ్ఛమైన బంగారం ధర రికార్డు స్థాయిలో 96వేల మార్క్ కు చేరుకుంది. ఈ క్రమంలో.. తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 14 ఏప్రిల్ 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,690, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.95,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర, వెండి



కిలోపై రూ.100 మేర ధర తగ్గింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,660 గా ఉంది.

-విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,660గా ఉంది.

-ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,840, 24 క్యారెట్ల ధర రూ.95,810 గా ఉంది.

-ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,660 గా ఉంది.

-చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,690, 24 క్యారెట్ల రేటు రూ.95,660 గా ఉంది.

-బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,660 గా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,092,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,09,900

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది.

ముంబైలో రూ.99,900గా ఉంది.

బెంగళూరులో రూ.99,900

చెన్నైలో రూ.1,09,900 లుగా ఉంది.

## టాటా కర్వ్ ఈవీ నయా వెర్షన్ రిలీజ్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** టాటా కర్వ్, టాటా కర్వ్ ఈవీ కార్లు పేరుకు తగినట్టుగానే నలుపు రంగుతో ఆకట్టుకున్నాయి. వీటి ధరలు రూ.16.49 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతాయి. ప్రత్యేక మైన డిజైన్, బ్యాడ్జింగ్, నల్లటి ఇంటీరియర్ వీటి ప్రత్యేకతలు. వీటిలో కర్వ్ డార్క్ ఎడిషన్ కారు అకంప్లిష్డ్ ఎస్, అకంప్లిష్డ్ ఒప వేరియంట్లలో లభిస్తోంది. కర్వ్ ఈవీ డార్క్ ఎడిషన్ ను ఎంపవర్డ్ ఒప వేరియంట్ లో తీసుకువచ్చారు. డార్క్ ఎడిషన్ సంబంధిత వేరియంట్ల కంటే రూ.32 వేలు ఎక్కువగా ఉంటుంది. అకంప్లిష్డ్ ఎస్ వేరియంట్ లోని 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ కారు ధర రూ.16.49 లక్షల నుంచి మొదలవుతుంది. టాప్ స్పెక్ అయిన 1.5 లీటర్ డీజిల్




ఇంజిన్, ఏడు స్పీడ్ డీఎస్జీతో రూ.19.52 లక్షల నుంచి లభిస్తోంది. ఇక ఎంపవర్డ్ ప్లస్ ఏ వేరియంట్ లో లభించే కర్వ్ ఈవీ రూ.22.24 లక్షల ధరకు అందుబాటులోకి వచ్చింది. దీనిలో 55 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జిపై సుమారు 502 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు.టాటా కర్వ్, టాటా కర్వ్ ఈవీ డార్క్ ఎడిషన్ మోడళ్ల డిజైన్, ఇతర విషయాలకు వస్తే.. రెండూ కార్లు కార్బన్ బ్లాక్ రంగులో ఆకట్టుకుంటున్నాయి. బ్లాక్ అవుట్ బంపర్లు, ప్రత్యేక మైన బ్యాడ్జింగ్, ఏరో ఇన్సర్ట్ లతో కూడిన 18 అంగుళాల డార్క్ అల్లాయ్ వీల్స్ బాగున్నాయి. కార్ల లోపలి భాగంలో నలుగు రంగు థీమ్ కొనసాగించారు. డ్యాష్ బోర్డు, సెంటర్ కన్సోల్, డోర్ ట్రిమ్ లను పియానో బ్లాక్ యాక్సెంట్, బ్ల్యూ యాంబియంట్ లైటింగ్ తో రూపొందించారు. వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన 12.30 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ డిస్ ప్లే, 10.25 అంగుళాల డిజిటల్ క్లస్టర్, ముందు వరుసలో వెంటిలేటెడ్ సీట్లు, పనోరమిక్ సన్ రూఫ్, వైర్ లెస్ చార్జింగ్, డ్యూయల్ జోన్ ఆటోమెటిక్ క్లైమెట్ కంట్రోల్, తొమ్మిది స్పీకర్ల జేబీఎల్ ఆడియో సిస్టమ్ ఏర్పాటు చేశారు

## లక్నోపై చెన్నై సూపర్ కింగ్స్ విజయం

వరుస పరాజయాలతో సతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు ఓ విజయం సాధించింది. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. చెన్నై కెప్టెన్ ధోనీ (26 నాటౌట్), శివమ్ దూబె (43 నాటౌట్) కీలక పరుగులు చేసి చెన్నైకు విజయాన్ని అందించారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న లఖ్‌నవూ జోరుకు చెన్నై బ్రేకులు వేసింది. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో ఈ రోజు (ఏప్రిల్ 14) లఖ్‌నవూ, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూపై చెన్నై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. వ్యూహం ప్రకారం బౌలింగ్ చేసిన చెన్నై బౌలర్లు లఖ్‌నవూ హార్డ్ హిట్టర్లను కట్టడి చేశారు. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై చెన్నై బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశారు. దీంతో లఖ్‌నవూ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే పంత్ (63) అర్ధశతకం సాధించి జట్టుకు ఫైటింగ్ స్కోరు అందించాడు. మిచెల్ మార్ష్ (30) మరోసారి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఆయుష్ బదోనీ (22), అబ్దుల్ సమద్ (20) కీలక పరుగులు చేశారు. దీంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి




166 పరుగులు చేసింది. నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ ఒక్కో వికెట్ తీశారు.

అనంతరం 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకు అదిరిపోయే ఆరంభం లభించింది. రచిన్ రవీంద్ర (37), రషీద్ (27) తొలి వికెట్‌కు 50 పరుగులకు పైగా జోడించారు. అయితే ఓపెనర్లు ఇద్దరూ అవుటైన తర్వాత చెన్నై గెలుపుపై అనుమానాలు మొదలయ్యాయి. రాహుల్, రవీంద్ర జడేజా, విజయ్ శంకర్ సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. అయితే శివమ్ దూబే (43), ఎంఎస్ ధోనీ (26) సమయోచితంగా ఆడుతూ చెన్నైను విజయ తీరాలకు చేర్చారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీశాడు. మార్‌క్రమ్, దిగ్వేష్, ఆవేష్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు

## పంజాబ్ కింగ్స్‌కు దెబ్బ మీద దెబ్బ!

### -సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఓటమి.. ఇప్పుడు స్టార్ ప్లేయర్ టోర్నీకి దూరం!

**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకు ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. గత మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓడిపోయినప్పటికీ, బలమైన జట్టుగా కనిపిస్తోంది. ఇంతలో పంజాబ్ కింగ్స్‌ను ఓ ఆటగాడి గాయం ఆందోళన పరుస్తోంది. స్టార్ పేసర్ లాకీ ఫెర్గూసన్ గాయం కారణంగా ఐపీఎల్ 2025లో మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం సందేహంగా మారింది. ఐపీఎల్ 2025లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫెర్గూసన్ కాలికి గాయం అయింది. ఎస్ఆర్‌హెచ్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో రెండు




బంతులు వేసిన తర్వాత ఫెర్గుసన్ తన ఎడమ తొడను పట్టుకుని, నొప్పితో విలవిల్లాడిపోయాడు.ఆ తర్వాత గ్రౌండ్ వదిలి వెళ్లిపోయాడు. పంజాబ్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హోప్స్ ఫెర్గూసన్ కు ప్రస్తుతం రెస్ట్ అవసరం అని వెల్లడించాడు. "ఫెర్గూసన్ తర్వాత మ్యాచ్‌లు ఆడలేడు. టోర్నమెంట్ ముగిసే సమయానికి మేము అతన్ని తిరిగి జట్టులోకి తీసుకోవాలని ఆశిస్తున్నా.. అతను అందుబాటులో ఉంటాడని ఇప్పుడే చెప్పలేం. అని ముల్లన్‌పూర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన పంజాబ్ మ్యాచ్ తర్వాత హోప్స్ అన్నారు. మరి ఫెర్గుసన్ పూర్తిగా టోర్నీకి దూరమైతే.. పంజాబ్ ఏ ప్లేయర్‌ను రీప్లేస్‌మెంట్ తీసుకుంటుందో చూడాలి. అయితే ఈ సీజన్‌లో మంచి ప్రదర్శన కనబరుస్తున్న ఫెర్గుసన్ లేకపోవడం పంజాబ్ కు గట్టి ఎదురుదెబ్బగా చెప్పుకోవచ్చు.

# స్పోర్ట్స్

## ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు జరిమాన



**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ కు జరిమానా విధించారు. ఐపీఎల్‌లో ఆదివారం ముంబైతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా.. అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ఉత్కంఠంగా జరిగిన ఆ మ్యాచ్‌లో ముంబై 12 రన్స్ తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 రన్స్ చేసింది. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 19 ఓవర్లలో 193 రన్స్ చేసి ఆలౌటైంది.ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ముంబైతో జరిగిన మ్యాచ్‌లో డీసీ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు ఫైన్ వేశామని, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఆర్టికల్ 2.22 ఉల్లంఘన కింద అతనికి జరిమానా విధించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. టోర్నమెంట్‌లో తొలిసారి డీసీ ఓటమి పాలైంది. ఐపీఎల్‌లో అక్షర్ పటేల్ సరిగా పర్ఫార్మ్ చేయడం లేదు. అయిదు మ్యాచుల్లో అతను ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఇక బ్యాటింగ్‌లో ఇప్పటి వరకు 67 రన్స్ మాత్రమే చేశాడతను.